క్లుప్తంగా

పెద్దాపురంలో బీజేపీ కార్యాలయం

సామర్లకోట: నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేలా శుక్రవారం పెద్దాపురంలో బీజేపీ కార్యాలయాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభిస్తారని పార్టీ నాయకుడు గొరకపూడి చిన్నయ్యదొర తెలిపారు. బుధవారం స్థానిక సంపెంగ తోటలోని పార్టీ కార్యాలయంలో విలేకర్లకు వివరాలు తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల బీజేపీ అధ్యక్షులు కాటంరెడ్డి ఏడుకొండలు, తలాటం గంగబాబు, అల్లు ప్రసాద్, పోతుల వీరప్రభాకర్, అరుణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కేంద్రానికి ప్లేట్ల తయారీ యంత్రం అందజేత



దివ్యాంగుల కేంద్రానికి మెషీన్ అందజేస్తున్న ఎమ్మెల్యే

సామర్లకోట: భోజనాల పేపరు ప్లేట్ల తయారీ మెషీన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక సిరి మానసిక దివ్యాంగుల కేంద్రానికి రైతు సంఘ అధ్యక్షుడు కంటే బాబు కుటుంబం సమకూర్చిన రూ.లక్ష విలువైన మెషీన్‌ను కేంద్రం నిర్వాహకులు గోపిదేవికి ఎమ్మెల్యే బుధవారం అందజేశారు. ఈ కేంద్రంలో సుమారు 80 మంది విద్యార్థులకు చదువుతో పాటు,, వివిధ వృత్తుల్లో శిక్షణ ఇస్తున్నట్లు గోపిదేవి తెలిపారు. ప్లేట్ల తయారీలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని, డిటర్జెంట్ పౌడర్ తయారు చేస్తున్నారన్నారు. దివ్యాంగులు తయారు చేసే ప్లేట్ల మార్కెటింగ్‌కు సహకరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ యార్లగడ్డ చిన్ని, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ అడబాల కుమారస్వామి, ఉమ్మడి జిల్లా కబడ్డీ సంఘ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


భీమేశ్వరుడికి కార్తిక మాస పూజలు



భీమేశ్వరస్వామి వారు

సామర్లకోట: పంచారామ క్షేత్రంలోని కుమారారామ భీమేశ్వరస్వామికి బుధవారం కార్తిక మాస పూజలు నిర్వహించారు. కార్తిక మాసం సందర్భంగా ఆలయంలో నెల రోజుల పాటు పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రతి రోజు పాలతో క్షీరాభిషేకం చేస్తున్నారు. సాయంత్రం స్వామి వారిని, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో నిత్యం లక్షపత్రి పూజలు కొనసాగుతున్నాయి. రూ.2,500 చెల్లించి భక్తులు పూజల్లో పాల్గొంటున్నారు. ఈ మేరకు బుధవారం అయ్యగారి కామేశ్వరి కుటుంబ సభ్యులు లక్షపత్రి పూజలు చేయించుకున్నారు. ఆలయ ధ్వజ స్తంభం వద్ద ఆకాశదీపం పూజలు చేశారు. ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



కార్యక్రమానికి హాజరైన స్వాములు

కొత్తపల్లి: మండలంలోని రవీంద్రపురంలో బుధవారం రాత్రి అయ్యప్పస్వామి భారీ లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 18వ సారి మాల ధరించిన మొగిలి సత్యనారాయణ గురుస్వామి ఈ పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీంతో అయ్యప్ప నామస్మరణతో కొత్తపల్లిలో మార్మోగింది. ఉదయం గ్రామంలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఊరేగించారు. శబరిమల ఆలయ నమూనాను ఏర్పాటు చేసి, స్వామివారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం నుంచే కాకుండా, పిఠాపురం, గొల్లప్రోలు, కాకినాడ రూరల్ మండలాల నుంచి భక్తులు హాజరయ్యారు.

అప్పుడలా.. ఇప్పుడెలా..!?

- 2014లో భూమిపూజ చేసినా.. పూర్తి చేయని గోరింట-మల్లాం రహదారి
- రెండు నియోజకవర్గాలకు లింకు రోడ్డు ఇది
- ఇక్కట్లు ఎదుర్కొంటున్న ప్రయాణికులు
- ఇప్పుడైనా పూర్తి చేస్తారా అని సందేహాలు



గోతులతో అధ్వానంగా ఉన్న గోరింట-మల్లాం రహదారి

పెద్దాపురం: నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామంటూ ప్రగల్భాలు పలికిన ప్రస్తుత పాలకులు.. గత 2014 టీడీపీ ప్రభుత్వ హయాంలో భూమిపూజ చేసినా.. నేటికీ ఆ రహదారి నిర్మాణానికి నోచుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ప్రచారానికి అరాటపడి, ప్రజా సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవనడానికి మాజీ డిప్యూటీ సీఎం, ప్రస్తుత డిప్యూటీ సీఎంల నియోజకవర్గ పరిధిలో ఉన్న ఈ రహదారే నిదర్శనం. డివిజన్ కేంద్రమైన పెద్దాపురం పట్టణానికి వచ్చే లింకు రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని కూటమి నేతలు ప్రకటనలు చేసుకుంటున్నారే మినహా, కాస్తంత కూడా లింకు రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారించడం లేదు. ఈ రహదారిపై ఇప్పటికీ ప్రజలు నానా అవస్థలు పడుతూనే ఉన్నారు.

రహదారే నిర్మించలేదు

రెండు నియోజకవర్గాలను కలిపే ప్రధాన రహదారి ఏళ్ల తరబడి అధ్వానంగా ఉంది. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే ఆయా నియోజకవర్గాల ప్రజలు నానా అనవస్థలు పడుతున్నారు. పెద్దాపురం, పిఠాపురం సెగ్మెంట్లను కలుపుతూ ఉన్న ఈ రోడ్డుపై గోరింట, మల్లాం గ్రామాల ప్రజలతో పాటు, సుదూర ప్రాంతాల వారు ప్రయాణాలు చేస్తుంటారు. అప్పటి టీడీపీ ప్రభుత్వ హయంలో 2014లో ఈ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కూడా జరిగింది. కానీ రోడ్డు నిర్మాణ పనులు మాత్రం నిలిపివేశారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డుకు కనీస మరమ్మతులు చేపట్టారు. తదుపరి వర్షాల కారణంగా రహదారి మరింత గుంతలు పడడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోరింట గ్రామానికి చెందిన హైస్కూల్ విద్యార్థులు పిఠాపురం మండలం మల్లాంలోనే విద్యనభ్యసిస్తారు. వర్షాకాలంలో ఈ రెండు గ్రామాల ప్రజల అవస్థలు వర్ణనాతీతం. గోతుల్లో నీరు చేరడంతో వాహనచోదకులు గోతుల్లో పడి గాయాల బారిన పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అయినా సంబంధిత శాఖాధికారులు మాత్రం తమకు పట్టనట్లు వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

లింకు రోడ్లపై దృష్టి సారించాలి



మండల కేంద్రమైన పెద్దాపురం నుంచి గోరింట మీదుగా మల్లాం వెళ్లేందుకు ఉన్న రోడ్డు అభివృద్ధి చేయడంలో అదికారులు విఫలమయ్యారు. లింకు. పుంత రోడ్ల నిర్మాణం కారణంగా ప్రజలు ప్రయాణాలు అత్యంత సురక్షితంగా, సౌకర్యవంతంగా చేసుకోవచ్చు. ప్రస్తుత పాలకులు, అధికారులు రహదారి నిర్మాణంపై దృష్టి సారించి ప్రజల కష్టాలను తీర్చాలి.

– గుణ్ణం లక్ష్మణరావు, చైర్మన్, ఫర్ ది పీపుల్ ఫౌండేషన్, పెద్దాపురం

త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలి



ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నేపథ్యంలో లింక్ రోడ్ల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలి. గోరింట నుంచి మల్లాం రహదారి నిర్మాణ విషయంపై రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు దృష్టి సారించాలి. సంబంధిత మంత్రి, అధికారులతో మాట్లాడి, త్వరితగతిన రోడ్డు నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి.

– సన్నాయిల దుర్గాజ్యోతి, గృహిణి, మల్లాం, పిఠాపురం మండలం

డ్రైన్‌లో పూడికతీతకు స్పెషల్ డ్రైవ్



పూడికతీతను పరిశీలిస్తున్న శానిటరీ ఎస్సై తదితరులు

సాక్షి ఇంపాక్ట్

సామర్లకోట: స్టేషన్ సెంటర్‌లోని ప్రధాన డ్రైన్‌లో పూడికతీతకు బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 'పొంగి ప్రవహిస్తున్న డ్రైన్' శీర్షికన 'సాక్షి'లో వచ్చిన కథనానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ స్పందించారు. స్థానిక బసివిరెడ్డి సత్రం నుంచి బస్సు కాంప్లెక్స్ వరకున్న డ్రైన్‌లో పూడికతీతకు 15 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. డ్రైనుపై శ్లాబులను తొలగించి పూడిక తొలగించారు. స్టేషన్ సెంటర్‌లో ప్రధాన డ్రైన్‌ను ఆక్రమించి, శ్లాబ్ రాళ్లు వేయడంతో పూడిక తీయడానికి అవకాశం లేకుండా పోయింది. దీనికితోడు డ్రైన్ పొడవునా ఉన్న హోటళ్ల నిర్వాహకులు వ్యర్థాలను డ్రైన్‌లోనే వేస్తున్నారు. దాంతో స్టేషన్ సెంటర్‌లో డ్రైను పొంగి ప్రవహిస్తోంది. కాగా పూడికతీత పనులను కౌన్సిలర్ పితాని కృష్ణ, మాజీ కౌన్సిలర్ కురుకూరి సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టరు రాజశేఖర్ పరిశీలించారు.

ధాన్యం రవాణాకు కాజ్ వే నిర్మించాలి

కలెక్టర్‌కు రైతుల వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్, రైతులు

సామర్లకోట: మండలంలోని వీకే రాయపురం గ్రామంలో ఏలేరు కాలువపై కాజ్ వేను నిర్మించి, రైతుల ధాన్యం రవాణాకు మార్గం కల్పించాలని రైతులు కోరారు. ఈ మేరకు సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావు, మాజీ సర్పంచ్ కుర్రా రాజు ఆధ్వర్యంలో కలెక్టర్ షణ్మోహన్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఏలేరు కాలువపై ఉన్న కాజ్‌వే పూర్తిగా శిథిలం కావడంతో 'సాక్షి'లో 'కష్టాల కాజ్‌వేలు' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం విదితమే. ఈ మేరకు పేపర్ కట్టింగ్‌తో పాటు ఎమ్మెల్యే సిఫార్సు లేఖను వారు కాకినాడ కలెక్టరేట్ వెళ్లి కలెక్టర్‌కు అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఏలేరు కాలువకు ఉధృతంగా వరద రావడంతో, కాజ్‌వే పూర్తిగా కొట్టుకుపోయిందని రైతులు కలెక్టర్‌కు వివరించారు. ఏలేరు కాలువ ఆవలి వైపు సుమారు నాలుగు వేల ఎకరాల పంట భూములున్నాయని, ప్రస్తుతం పంటలు కోత దశలో ఉన్నాయని వివరించారు. ఆ పంట ధాన్యాన్ని కాజ్‌వే మీదుగా మాత్రమే తీసుకు రావాల్సి ఉందని సర్పంచ్ సర్వేశ్వరరావు వివరించారు. అదేవిధంగా గ్రామంలోని తూటేరు డ్రెయిన్‌లో పూడికతీతకు గతంలో రూ.10 లక్షలు మంజూరయ్యాయని, వరుసగా వర్షాలు, ఎన్నికలు రావడంతో పనులు ప్రారంభం కాలేదని గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు పూడికతీతకు నిధులు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులకు ఉపయోగపడే కాజ్‌వేను పరిశీలించి, అంచనాలు తయారు చేయించి వెంటనే పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. తూటేరు డ్రెయిన్‌లో పూడికతీతకు వేసవి కాలంలో నిధులు విడుదల చేస్తామని చెప్పారని సర్పంచ్ సర్వేశ్వరరావు తెలిపారు.

రైల్వే ఉద్యోగ నేతల ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు

సామర్లకోట: గుర్తింపు సంఘ ఎన్నికల్లో భాగంగా రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ తరఫున ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభించినట్లు రైల్వే స్టేషన్ మేనేజర్, సంఘ్ కార్యదర్శి ఎం రమేష్ తెలిపారు. బుధవారం రాత్రి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, సామర్లకోట బ్రాంచికి సంబంధించి కాకినాడ నుంచి కడియం వరకు వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులను కలిసి ఎంప్లాయీస్ సంఘ్‌కు ఓట్లు వేయాలని కోరామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రైల్వేమెన్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ జి.గణేశ్వరరావు, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ వైఎస్ బాబు తదితరులు పాల్గొన్నారు. డిసెంబర్ 4, 5 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయి.

ఆకాశ దీపాన్ని వీక్షించిన భక్తులు



ధ్వజ స్తంభం వద్ద నిర్వహిస్తున్న ఆకాశ దీపం పూజలు

సామర్లకోట: ప్రముఖ బాలాత్రిపుర సుందరి సమేత చాళుక్య కుమారారామ భీమేశ్వరస్వామి ఆలయంలో బుధవారం రాత్రి ధ్వజ స్తంభం వద్ద నిర్వహించిన ఆకాశ దీపాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేమూరి సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు, అళ్లకి రాజగోపాల్‌శర్మ, సన్నిధిరాజు వెంకన్న ఆకాశ దీపానికి పూజలు నిర్వహించారు. ఆకాశ దీపాన్ని తాడుతో పైకి లాగుతున్న సమయంలో భక్తులు హర హర మహాదేవ శంభోశంకర అంటూ నినాదాలు చేశారు. ఆలయం శివనామ స్మరణతో మార్మోగింది. ధ్వజ స్తంభ శిఖర భాగంలో ఆకాశ దీపాన్ని ఉంచారు.

అలరించిన జ్యోతిర్లింగార్చన



పంచారామ క్షేత్రంలో చేసిన జ్యోతిర్లింగార్చన

సామర్లకోట: పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరి సమేత చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి దీపారాధన సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగార్చన చూపరులను అలరించింది. ఆలయంలో లక్షపత్రి పూజలు చేసుకున్న భక్తులకు ఆలయానికి చెందిన దీపారాధన సంఘ సభ్యులు జ్యోతిర్లింగార్చన ఏర్పాటు చేస్తారు. పూజలు పూర్తయ్యే సమయానికి ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగార్చనలో దీపాలను లక్షపత్రి పూజలు చేసుకున్న వారు వెలిగిస్తారు. కార్తిక మాసంలో శివాలయంలో దీపాలు వెలిగించడం ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయనే నమ్మకంతో ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. లక్షపత్రి పూజలు చేసుకున్న కుటుంబ సభ్యులు దీపాలను వెలిగించగా, మిగిలిన వాటిని ఆలయానికి వచ్చిన భక్తులు కొనసాగించారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగుళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగుళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నైసెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నైసెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రగాచి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగుళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగుళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగుళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కొయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రుఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకులం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55

అగ్ని బాధితులను ఆదుకోవాలి



బాధితులను పరామర్శిస్తున్న వంగా గీత

కొత్తపల్లి: ప్రభుత్వం అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వంగా గీత అన్నారు. పిఠాపురం పట్టణంలో ఇటీవల ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన ఘటనలో బాధితులు నాగబాబు, శివకుమార్ కుటుంబాలను బుధవారం రాత్రి ఆమె పరామర్శించారు. ప్రతి రోజు కూలీ పనికి వెళ్తే కానీ కుటుంబం గడవని నిరుపేదలపై అగ్ని కన్నెర్ర చేసిందన్నారు. అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం ద్వారా నిత్యావసర వస్తువులను అందించి ఆదుకోవాలన్నారు. ఆమె వెంట పార్టీ నాయకులు గండేపల్లి బాబి, కొత్తపల్లి వీరవెంకట సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

తీశారు సరే.. తీసుకెళ్లేదెప్పుడో..!

- చంద్రశేఖరస్వామి ఆలయం వద్ద రోడ్డుపై పూడికలు
- ఇబ్బందులు పడుతున్న భక్తులు



చంద్రశేఖరస్వామి ఆలయం ఎదురుగా రోడ్డుపై వేసిన పూడికలు

సామర్లకోట: పాత సామర్లకోటలో ప్రసిద్ధిచెందిన చంద్రశేఖరస్వామి ఆలయం ఎదురుగా రోడ్డుపై వేసిన పూడిక వ్యర్థాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. డ్రైనులో పూడికలు పెరిగిపోవడం వలన వర్షాలు వచ్చిన సమయాల్లో మురుగునీరు సమీపంలోని ఇళ్లలోకి చేరుతుందని స్థానికులు చెబుతున్నారు.పూడికతీతతో పాటు, డ్రైను నిర్మాణం చేయాలని వార్డు కౌన్సిలర్ కాళ్ల శ్యామల, మాజీ కౌన్సిలర్ కాళ్ల లక్ష్మీనారాయణలు ఇటీవల మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, కమిషనర్ ఎ శ్రీవిద్యకు వినతిపత్రం అందజేసిన విషయం విదితమే. ఈ మేరకు కమిషనర్ పూడికతీతకు ఏర్పాట్లు చేశారు. అయితే పూడిక నాలుగు రోజులు గడిచినా రోడ్డుపై ఉన్న పూడికను తొలగించకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంచారామ క్షేత్రం తరువాత ఇక్కడ అత్యంత ప్రసిద్ధి చెందిన దేవస్థానంగా చంద్రశేఖర స్వామి ఆలయం ఉంది. కార్తిక మాసం కావడంతో ప్రతి రోజు వందలాది మంది భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు. పూడికల వ్యర్థాల కారణంగా వారి వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి అవకాశం లేకుండాపోతోంది. పూడికల మురుగునీరు రోడ్డుపై ప్రవహించడంతో, భక్తులు ఆ నీటిని తొక్కుకుంటూ ఆలయంలోకి వెళ్లాల్సి వస్తోందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అయ్యరక సంఘ అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పూడికను తొలగించి, భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. బుధవారం ఉదయం స్టేషన్ సెంటర్‌లోని డ్రైనులో పూడిక తీసి వెంటనే తొలగించగా, చంద్రశేఖర స్వామి ఆలయం వద్ద ఇప్పటి వరకు ఎందుకు తొలగించలేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వర్షాలు వస్తే డ్రైను శుభ్రం చేసినా, ప్రయోజనం ఉండదని వాపోతున్నారు.